హనుమంతరావు మృతికి ఘన నివాళి

హనుమంతరావు పార్థివదేహానికి నివాళులర్పిస్తున్న దావ వసంత, ఎమ్మెల్యేను పరామర్శిస్తున్న జీవన్‌రెడ్డి

జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ తండ్రి హనుమంతరావు మృతికి జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను ప్రస్తుతించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

'సహకార' సేవలను వినియోగించుకోవాలి

మాట్లాడుతున్న సిరిపూర్ సహకార సంఘం చైర్మన్ బద్ధం అంజిరెడ్డి

మల్లాపూర్, మార్చి 29: సహకార సం ఘం సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సిరిపూర్ సహకార సంఘం చైర్మన్ బద్ధం అంజిరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం సిరిపూర్ కార్యాలయ ఆవరణలో పాలకవర్గ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న యాసంగి ధాన్యం కోనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, గతంలో సంఘానికి సంబంధించిన నిధుల అవకతవకలకు పాల్పడిన మాజీ సీఈవో పరమేశ్ నుంచి డబ్బులను రికవరీ చేస్తామని, నష్టపోయిన రైతులను ఆదుకుంటామని చెప్పారు. ఇక్కడ సహకార సంఘ వైస్‌చైర్మన్ సుధాకర్ రెడ్డి, డైరెక్టర్లు, సహకార సీఈవో రాజేశ్వర్ తదితరులు ఉన్నారు.

ఐక్యతతోనే బలహీన వర్గాల అభివృద్ధి

ఎన్నికైన వారికి నియామకపత్రాలు అందిస్తున్న నల్ల వెంకటేశ్వర్లు

మారుతీనగర్,మార్చి 29: ఐక్యతతోనే బలహీనవర్గాల అభివృద్ధి సాధ్యమని బీసీ సంక్షేమ సం ఘం జిల్లా వ ర్కింగ్ ప్రెసిడెంట్ నల్ల వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మెట్‌పల్లి బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏ ర్పాటు చేసిన సమావేశంలో పలువురికి నియామక పత్రాలను అందజేశారు. ఈ సం దర్భంగా డివిజన్ యువజన విభాగం అధ్యక్షు డు ఆర్మూర్ రంజిత్, బీసీ సంక్షేమ సంఘం పట్టణ ప్రతినిధిగా బండి నాగరాజు, పట్టణ డివిజన్ సంయుక్త కార్యదర్శిగా గంగుల ఉపేంద్ర, మెట్‌పల్లి మండల ప్రధాన కార్యదర్శిగా చిలువేరి మల్లేశ్, మం డల కార్యదర్శిగా మంతెన గణేశ్, మండల యువజన విభాగం అధ్యక్షుడిగా చెక్కల శ్రీ కాంత్, మెట్‌పల్లి డివిజన్ కార్యదర్శిగా చింతకుంట దేవేందర్‌ను జిల్లా అధ్యక్షుడు నరేశ్ ఆదేశాలమేరకు నియమించారు. వీరి నియామకంపై పలువురు బీ సీ సంఘ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

కొనుగోలు కేంద్రాల్లోనే 'మద్దతు'

- రైతులు సద్వినియోగం చేసుకోవాలి
- జగిత్యాల అదనపు కలెక్టర్ రాంబాబు
- జిల్లావ్యాప్తంగా ధాన్యం సెంటర్లు ప్రారంభం

మెట్‌పల్లి: పట్టణంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అదనపు కలెక్టర్ రాంబాబు

మెట్‌పల్లి,మార్చి29: జిల్లావ్యాప్తంగా ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ రాంబాబు రైతులకు సూచించారు. నాణ్యమైన వడ్లను తెచ్చి మద్దతు ధర పొందాలని కోరారు. శుక్రవారం మెట్‌పల్లి పట్టణంలోని విశాల సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ప్రస్తుతం యాసంగి సీజన్‌కు సంబంధించి ప్రభుత్వం ధాన్యం క్వింటాల్ ఏ గ్రేడ్ రకానికి రూ. 2203, సాధారణ రకానికి రూ. 2,183 మద్దతు ధర నిర్ణయించిందన్నారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవాలన్నారు. కార్యక్రమంలో మార్కెటింగ్ డీఎం హతిరాం, డీసీవో సత్యనారాయణ, ఏఎంసీ కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి, సీనియర్ ఇన్‌స్పెక్టర్ నిజామొద్దీన్, కార్యదర్శి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

భూషణరావుపేటలో..

కథలాపూర్, మార్చి 29: గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ రాంబాబు సూచించారు. శుక్రవారం మండలంలోని భూషణరావుపేటలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని ఆరబెట్టి అధికారులకు సహకరించాలన్నారు. తేమశాతం పరిశీలించాకే సిబ్బంది తూకం వేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి సత్యనారాయణ, సివిల్ సప్లయ్ డీఎం హతిరాం, సహకార ఇన్‌స్పెక్టర్ వేణుమాధవ్, సీఈవో అరుణ్, గడ్డం దేవారెడ్డి, విజయ్, రవి ఉన్నారు.

ఇబ్రహీంపట్నం మార్కెట్ ఆవరణలో..

ఇబ్రహీంపట్నం, మార్చి 29 : ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ ఆవరణలో శుక్రవారం సహకార సంఘం ఆధ్వర్యంలో జిల్లా సహకార డీసీవో సత్యనారాయణ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళారులను నమ్మి మోసపోవద్దని రైతులకు సూచించారు. ప్రభుత్వ ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధర ఏ గ్రేడ్ రకానికి రూ.2203లు, బీ గ్రేడ్ రకానికి రూ. 2183 మద్దతు ధర పొందాలన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకవచ్చేటప్పుడు దుమ్ము ధూళి లేకుండా 17 తేమశాతం మించకుండా ధాన్యం కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చి విక్రయించాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ ఇన్‌స్పెక్టర్ మహ్మద్ నిజామొద్దీన్, మార్కెట్ కమిటీ కార్యదర్శి సురేందర్, సహకార సంఘ కార్యదర్శి మంత్రి సతీశ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

బీర్‌పూర్ మోతినగర్‌లో..

సారంగాపూర్, మార్చి29: బీర్‌పూర్ మోతినగర్‌లో సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం కోఆపరేటీవ్ అసిస్టెంట్ సబ్ రిజిస్ట్రార్లు లచ్చయ్య, మల్లారెడ్డి ప్రారంభించారు. రైతులకు సీరియల్ నంబర్లు కేటాయించి ధాన్యం కొనుగోలు చేయాలని నిర్వాహకులకు సూచించారు. సెంటర్లలో కనీస వసతులు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో సహకార సంఘ కార్యదర్శి అయ్యోరి తిరుపతి, సిబ్బంది ఉన్నారు.

మల్లాపూర్‌లో..

మల్లాపూర్, మార్చి 29: మండల కేంద్రంలో స్థానిక పీఎసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కోనుగోలు కేంద్రంను శుక్రవారం సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ సిద్దిక్ ప్రారంభించారు. ఇక్కడ మార్కెట్ కమిటీ కార్యదర్శి సురేందర్, సీఈవో భూమేశ్, సిబ్బంది, రవి, రమేశ్, షాబుద్దీన్ ఉన్నారు.

వల్లంపల్లిలో..

మేడిపల్లి, మార్చి 29 : ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సింగిల్‌విండో సీఈవో తొర్తి గోపి రైతులకు సూచించారు. వల్లంపల్లి పీఏసీఎస్ ఆధ్వర్యంలో మండలంలోని వల్లంపల్లి, విలాయతాబాద్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో సిబ్బంది వినోద్, రమేశ్, హరీశ్, రైతులు నారాయణరెడ్డి, దేవయ్య, శ్రీనివాస్, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

సర్వాపూర్‌లో..

మల్యాల, మార్చి 29: మండలంలోని సర్వాపూర్‌లో మల్యాల పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని సహకార సంఘ అధికారి అశోక్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు నిర్ణీత ప్రమాణాల మేరకు ధాన్యాన్ని తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. కార్యక్రమంలో సంఘ కార్యదర్శి గోవర్ధన్, రైతులు ఇంద్రసేనారెడ్డి, సహకార సంఘ సిబ్బంది సురేశ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రాయికల్ మండలంలో..

రాయికల్, మార్చి 29: రాయికల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మహితాపూర్ రాయికల్, శివాజీనగర్, రామాజిపేట్, మూటపెల్లి, కొత్తపేట గ్రామాల్లో ధాన్యం కోనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. కార్యక్రమంలో సంఘం సీఈవో ఎలిగేటి రవికుమార్, సెంటర్ ఇన్‌చార్జిలు భూమేశ్, మహేశ్ , శంకర్, సురేశ్, మహేశ్, ప్రశాంత్, శ్రీనివాస్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మేడిపల్లి: ధాన్యం కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సీఈవో గోపి

సారంగాపూర్: బీర్‌పూర్ మండలం మోతినగర్‌లో

మల్లాపూర్‌లో..

బీఆర్ఎస్వీ మండలాధ్యక్షుడిగా చందు

నియామకపత్రం అందిస్తున్న సుంకె

మల్యాల, మార్చి 29 : బీఆర్ఎస్వీ మల్యాల మల్యాల మండలాధ్యక్షుడిగా పూడూరి చందు నియమితులయ్యారు. శుక్రవారం ఆయనకు బీఆర్ఎస్ చొప్పదండి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ నియామక పత్రాన్ని అందజేశారు. ఆ సందర్భంగా చందు మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

బీఆర్ఎస్‌వై ఉపాధ్యక్షుడిగా ప్రణయ్ కుమార్

కొడిమ్యాల, మార్చి 29: మండలంలోని పూడూర్ గ్రామానికి చెందిన పెండ్యాల ప్రణయ్ కుమార్ చొప్పదండి నియోజకవర్గ బీఆర్ఎస్‌వై ఉపాధ్యక్షుడిగా నియమితులయ్యారు. శుక్రవారం ఆయనకు పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి సుంకె రవిశంకర్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సుంకె మాట్లాడుతూ వచ్చే ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్‌కుమార్ గెలుపునకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు అజయ్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, అక్బర్ తదితరులు ఉన్నారు.

'బార్' అధ్యక్షుడికి సన్మానం

శ్రీనివాస్‌ను సత్కరిస్తున్న బీసీ నేతలు

మెట్‌పల్లి,మార్చి29:మెట్‌పల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నాలుగు సార్లు వరుసగా విజయం సాధించిన పుప్పాల లింబాద్రిని శుక్రవారం బీసీ సంక్షేమం సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. శాలువలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నల్ల వెంకటేశ్వర్లు, నాయకులు బొమ్మెల శంకర్, ఆకుల శ్రీనివాస్, సదానందం, రాజు, శేఖర్, నాగరాజు, సురేశ్, నర్సింగరావు, శివ, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రధాన కార్యదర్శికి ..

కోరుట్ల, మార్చి 29: పట్టణ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సుతారి శ్రీనివాస్‌ను శుక్రవారం మై ఫిట్ క్లబ్ జిమ్ సభ్యులు ఘనంగా సన్మానించారు. శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఇక్కడ జిమ్ నిర్వాహకుడు ఉరుమడ్ల చరణ్, క్లబ్ సభ్యులు ఉన్నారు.

కార్యకర్తల సమావేశం

మల్లాపూర్, మార్చి 29: మండల కేంద్రంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత జువ్వాడి కృష్ణారావు ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఇక్కడ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, మల్లయ్య, ఆనంద్‌గౌడ్, గంగారెడ్డి, సదానందచారి, నారాయణరెడ్డి, రాజిరెడ్డి ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో దంపతులకు గాయాలు

కోరుట్ల, మార్చి 29: పట్టణ శివారు మెట్‌పల్లి రోడ్డు జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో దంపతులకు తీవ్ర గాయాలైన సంఘటన శుక్రవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..మెట్‌పల్లికి చెందిన దుర్గా ప్రసాద్ మేస్త్రీగా పని చేస్తున్నాడు. భార్య రాధతో కలిసి పనిపై కోరుట్లకు వచ్చి ద్విచక్రవాహనంపై తిరిగి మెట్‌పల్లికి వెళ్తుండగా, ఎదురుగా వస్తున్న కారు ఢీ కొన్నది. ఈఘటనలో బైక్‌పై నుంచి కింద పడిన భార్యా భర్తలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు కోరుట్లలోని ప్రభుత్వ దవాఖానకు తరలించి మెరుగైన వైద్యం కోసం జగిత్యాల ప్రాంతీయ దవాఖానకు తీసుకెళ్లారు. వారి కుటుంబీకుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

టెట్ ఫీజు తగ్గించాలి

హుజూరాబాద్ టౌన్, మార్చి 29: ఉపాధ్యాయ అర్హత పరీక్ష 'టెట్' ఫీజు పెంపుతో నిరుద్యోగులపై పెనుభారం పడుతున్నదని, ప్రభుత్వం వెంటనే ఫీజు తగ్గించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కేశబోయిన రాము యాదవ్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో తక్కువ ఫీజులతో పోటీ పరీక్షలు నిర్వహిస్తామని పేర్కొన్నారని గుర్తు చేశారు. కానీ, ఎన్నికల టెట్ పేపర్‌కు రూ.వెయ్యి, రెండు పేపర్లకు రూ. 2 వేల ఫీజు నిర్ణయించడం సరికాదని పేర్కొన్నారు.

ఒంటిపై పెట్రోల్ పోసుకొని.. నిప్పంటించుకొని..

- మతిస్థిమితం లేని యువకుడి ఆత్మహత్య
- రాయికల్‌లో విషాద ఘటన

రాయికల్, మార్చి 29: ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకొని ఓ మతిస్థిమితం లేని యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ విషాద ఘటన గురువారం రాత్రి రాయికల్‌లో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..రాయికల్‌కు చెందిన బుస్స కళ్యాణ్ రామ్(18) ఇంటర్ పూర్తి చేసి ఇంటివద్ద ఉంటున్నాడు. కొంతకాలంగా మానసిక సమస్యలతో సతమతమవుతున్నాడు. గతంలో కూడా ఆత్మాహత్యాయత్నం చేశాడు. గురువారం రాత్రి పట్టణ శివారులోని ఎస్సీ కమ్యూనిటీకి చెందిన పాతకోళ్ల ఫారం వద్దకు వెళ్లి ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి తండ్రి బుస్స రమేశ్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

సర్వీస్ టీచర్లకు టెట్ మినహాయింపు ఇవ్వాలి

సిరిసిల్ల, మార్చి 29: సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొంగల వెంకటి కోరారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘ కార్యవర్గ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. ఉపాధ్యాయులు పదోన్నతులు పొందాలంటే టెట్ తప్పనిసరి అనే నిబంధన నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ నిరుద్యోగులకు టెట్ ఫీజు మినహాయించాలన్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు పిట్టల దే వరాజు, ప్రధాన కార్యదర్వి అజయ్‌కుమార్, లక్ష్మీ నారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షు లు పీ లచ్చయ్య కే నరేందర్, ముకేశ్, ఎల్లయ్య, ప్రవీణ్‌నాయక్, సుధీర్ ఉన్నారు.

ప్రార్థన మందిరాల్లో నీటి వితరణ

కలెక్టరేట్, మార్చి 29 : నగరంలోని ముస్లింలకు ప్రార్థనా మందిరాల్లో ఎంఐఎం ఆధ్వర్యంలో నీటి వితరణ చేస్తున్నట్లు పార్టీ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ తెలిపారు. ప్రతి రోజూ 625 క్యాన్ల నీటిని ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. నెలరోజుల పాటు నిరాటంకంగా ఉచిత వితరణ కార్యక్రమం కొనసాగుతుందని వెల్లడించారు. వేసవి కాలం దృష్ట్యా ముస్లింలకు చల్లని తాగునీరు అందుబాటులో ఉంచే సంకల్పంతో నగరంలోని నాలుగు వాటర్ ప్లాంట్ల నుంచి ఉచితంగా సరఫరా చేస్తున్నామన్నారు.

నేర విచారణలో నిర్లక్ష్యం చేయద్దు

- పరిస్థితులకు అనుగుణంగా దర్యాప్తు చేపట్టాలి
- గంజాయి నిర్మూలనపై దృష్టి పెట్టాలి
- నేర సమీక్షా సమావేశంలో ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్

మాట్లాడుతున్న ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్

జగిత్యాల కలెక్టరేట్, మార్చి 29 : నేరాల విచారణలో నిర్లక్ష్యం చేయవద్దని, పరిస్థితులకు అనుగుణంగా దర్యాప్తు చేపట్టి దోషులకు శిక్ష పడేలా చేయాలని జగిత్యాల ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ పోలీసులకు సూచించారు. జగిత్యాల పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీసు అధికారులతో ఎస్పీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. జిల్లాలో గంజాయి నిర్మూలనకు పటిష్ట చర్యలు చేపట్టాలని నిర్దేశించారు. అంతర్ జిల్లా, అంతరాష్ట్రాల నుంచి గంజాయి రవాణాను అరికట్టాలని, రవాణాదారులు, జిల్లాలో క్రయవిక్రయాలు చేపట్టే వారి కదలికలపై నిఘా పెట్టాలన్నారు. మత్తు పదార్థాలకు సంబంధించి స్థానికులకు తెలిస్తే పోలీసులకు సమాచా రం అందించాలన్నారు. లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ప్రతి పోలీసు అధికారి, సిబ్బం ది అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వర్తించాలని కోరారు. ఈ సమావేశంలో ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, డీఎస్పీలు రఘుచందర్, ఉమామహేశ్వర్‌రావు, రం గారెడ్డి, డీసీఆర్‌బీ, సీసీఎస్, ఐటీ కోర్ ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, నాగేశ్వర్‌రావు, రఫీక్‌ఖాన్, సీఐలు, ఎస్ఐలు, డీసీఆర్‌బీ, ఐటీ సిబ్బంది పాల్గొన్నారు.

ఆశీర్వదించండి..సేవలందిస్తా

- ప్రజలకు అందుబాటులో ఉంటా
- ఎంపీ అర్వింద్ ఐదేండ్లలో చేసిందేమీలేదు
- బీజేపీ, కాంగ్రెస్ మాటలు నమ్మి మళ్లీ మోసపోవొద్దు
- నిజామాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్

నందిపేట్‌లో బస్సులో మహిళలను ఓటు అభ్యర్థిస్తున్న బాజిరెడ్డి గోవర్ధన్

నందిపేట్, మార్చి 29: వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో తనను ఆశీర్వదించాలని, సేవకుడిగా పనిచేస్తానని నిజామాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ కోరారు. శుక్రవారం ఆయన నందిపేట మండల కేంద్రంలో రాజ్యసభ సభ్యుడు కేఆర్ సురేశ్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలోని సాయిబాబా గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో నందిపేట్, డొంకేశ్వర్ మండలాల బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. నందిగుడిలో ప్రత్యేక పూజలు చేసి, మైనార్టీ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో బాజిరెడ్డి పాల్గొని మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో తనను గెలిపించాలని కోరారు. పార్లమెంట్ సమావేశాలు నడిచినప్పుడు ఢిల్లీలో, మిగతా రోజులు జిల్లాలో ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు దురాశకుపోయి దుఃఖాన్ని తెచ్చుకున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ అబద్ధపు ప్రచారాలను నమ్మి మోసపోయారని అన్నారు. కల్యాణలక్ష్మి, తులం బంగారం, సీఎం సహాయనిధి చెక్కులు, రైతుబంధు, 24 గంటల విద్యుత్, రూ.2 లక్షల రుణమాఫీ పథకాలు ఇంకా అమలుచేయడంలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ 420 హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందన్నారు. రైతులకు వరికి రూ.500 బోనస్ ఇచ్చి కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తామని చెప్పి ఇంతవరకు ప్రారంభించలేదన్నారు. కరెంట్ లేక బోరుబావులు వట్టిపోయి పంటలు ఎండిపోయి రైతన్నలు అరిగోస పడుతున్నారని అన్నారు. ఎంపీ ధర్మపురి అర్వింద్ జిల్లాకు చేసిందేమీ లేదన్నారు. ఐదు రోజుల్లో తెస్తానన్న పసుపు బోర్డు ఐదేండ్లు గడిచిపోయిందని, ఇంకా రాలేదన్నారు. కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాటలు నమ్మి మరోసారి మోసపోవద్దని బాజిరెడ్డి సూచించారు. కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ విఠల్‌రావు, మాజీ ఎమ్మెల్సీ వీజీ గౌడ్, ఎంపీపీ సంతోష్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే

పెగడపల్లి: బతికపల్లి చర్చిలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు

పెగడపల్లి,మార్చి29: పెగడపల్లి మండలంలోని బతికపల్లి, ఆరవెల్లి, సుద్దపెల్లి, ఎల్లాపూర్, లాగలమర్రి తదితర గ్రామాల్లో ని చర్చిల్లో శుక్రవారం గుడ్‌ఫ్రైడే వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా క్రైస్తవులు క్రీస్తును స్తుతిస్తూ సామూహిక ప్రార్థనలు చేశారు. ప్రభువు మానవాళికి ఇచ్చిన సందేశాలను ఫాస్టర్లు చదివి వినిపించారు. కార్యక్రమాల్లో ఫాస్టర్లు ప్రకాశ్, మహేశ్, ఇమ్మానియేల్, బెనహర్, జక్క య్య, నోహవు ఉన్నారు.

కథలాపూర్, మార్చి 29 : మండలంలోని భూషణరావుపేట, కథలాపూర్, తాండ్రాల గ్రామాల్లోని చర్చీల్లో శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలు క్రైస్తవులు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఫాస్టర్లు గసికంటి సామ్యేల్, మిట్టపెల్లి కిషన్, గాంధారి లక్ష్మీ నారాయణ, పాలెపు రాజేశ్, పానుగంటి రాజు తదితరులు పాల్గొన్నారు.

మేథో సంపత్తి హక్కులపై సదస్సు

సదస్సులో పాల్గొన్న కళాశాల ప్రతినిధులు

కోరుట్ల, మార్చి 29: పట్టణంలోని పీవీ నరసింహరావు పశు వైద్య కళాశాలలో శుక్రవారం మేథో సంపత్తి హక్కులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ఆఫ్ రిసెర్చ్, ఐసీ నోడల్ ఆఫీసర్ డాక్టర్ ఏకాంబరం విద్యార్థులకు వినూత్న ఆవిష్కరణలకు పేటెంట్ కోసం దరఖాస్తు చేసుకోవడానికి అవసరమైన వివరాలను అందజేశారు. నూతన ఆవిష్కరణలను ఇంటెలక్చువల్ ప్రాపర్టీ రైట్స్ (ఐపీఆర్)లో నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ మాధవరావు, వెటర్నరీ వైద్యులు శ్రీదేవి, సుష్మ, రవికాంత్, రాధకృష్ణ, శిరీష తదితరులు పాల్గొన్నారు.

వైభవం.. ముప్పురూ స్వాముల రథోత్సవం

భక్త జన సందోహం మధ్య స్వామివార్ల రథోత్సవం

ధర్మపురి,మార్చి29: ధర్మపురి నృసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం సాయంత్రం ముప్పురు స్వాములు లక్ష్మీ నరసింహ (ఉగ్ర, యోగ), వేంకటేశ్వర, శ్రీరామలింగేశ్వర స్వామివార్ల రథోత్సవం వైభవంగా నిర్వహించారు. అలంకరించిన రథంపై ఉత్సవ మూర్తులను ఉంచి భక్తుల గో విందనామ స్మరణ మధ్య పట్టణంలో ఊరేగించారు. అంతకు ముందు ఆలయంలో యాజ్ఞాచార్యులు పురుషోత్త మాచారి, వేదపండితులు బొజ్జ రమేశ్‌శర్మ మంత్రోచ్చారణల మధ్య హోమాది పూజలు చేశారు. రాత్రి వేళ చక్రతీర్థ, శ్రీయోగ లక్ష్మీనరసింహస్వామివారి పుష్పయాగ పూజలు నిర్వహించారు. ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్, సూపరింటెండెంట్ ద్యావళ్ల కిరణ్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, డీసీఎమ్మెస్ చైర్మన్ డా.ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి ఉన్నారు.

గంజాయి తరలిస్తున్న ఇద్దరి అరెస్ట్

వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ

మల్లాపూర్,మార్చి29: గంజాయిని అక్రమంగా తరలిస్తున్న ఇద్దరి నిందితులను మల్లాపూర్ పోలీసులు అరెస్ట్ చేశారు. మల్లాపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో నిందితుల అరెస్ట్‌ను చూపి మెట్‌పల్లి డీఎస్పీ ఉమామహేశ్వరరావు వివరాలను వెల్లడించారు. జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ ఆదేశాల మేరకు శుక్రవారం మధ్యాహ్నం జిల్లా సరిహద్దులోని మల్లాపూర్ మండలం ఓబులాపూర్ చెక్‌పోస్ట్ వద్ద పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో నిర్మల్ జిల్లా ఖానాపూర్ వైపు నుంచి జగిత్యాల జిల్లాలోకి బైక్‌పై ప్రవేశిస్తున్న ఇద్దరిని అనుమానం వచ్చి అదుపులో